సంపుటి :02 సంచిక :2015 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 22 , అక్టోబర్ 2025

## 8 జోన్లు 31 సెక్టార్లు

05

- మూడో జోన్ గా జంపన్న వాగు ప్రాంతం
- 1,050 ఎకరాల్లో 49 పార్కింగ్ ప్రదేశాలు
- నవంబర్ 30 వరకు ఏర్పాట్లు పూర్తి
- మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



# రామప్పలో కార్తీకమాస ఉత్సవాలు

- శివనామ స్మరణతో మారుమ్రోగనున్న ఆలయం
- ప్రత్యేక పూజలు నిర్వహించనున్న భక్తులు
- ఆలయ ఈఓ బిల్ల శ్రీనివాస్

03

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, యునెస్కో మెచ్చిన రామప్ప దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రామప్ప ఆలయంలో నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్తీక మాసంలో శివారాధన చేయడం మంచిదని భక్తులకు సూచించారు. ఈ కార్తీకమాసం వచ్చే నెల 20 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్తీక మాసంలో నెల రోజులపాటు అభిషేకాలు అర్చనలు చేయదలుచుకునే వారు దేవాలయ ప్రాంగణంలో రూ.1,116లు చెల్లించి రసీదు పొందాలని వివరించారు. నెల రోజులపాటు అర్చన అభిషేకాలు చేయించుకునే భక్తులకు ఆలయ ప్రాంగణంలో స్వామివారి తీర్థ ప్రసాదము, శేష వస్త్రములు అందజేయబడుతుందని సూచించారు.

– అక్షరదర్బార్, వెంకటాపూర్






# పారాహుషార్ !

## వరంగల్ జిల్లాలో ఫేక్ కాల్స్ కలకలం

అడుసు తొక్కనేల.. కాలు కడుగ నేల..? అనే సామెత తెలుగులో ఎంతో ఫేమస్. తెలిసి తెలిసి బురద ఎందుకు తొక్కాలి? కష్టంగా కాళ్లెందుకు కడుక్కోవాలి అనేది సామెత సారాంశం. అయితే.. ఇప్పుడు మనం తెలుసుకునే అంశం కేవలం కాళ్లు కడుక్కుంటే సమసిపోయే పొరపాటు కాదు. నకిలీ అధికారి ఫేక్ కాల్ బుట్టలో ఓ అధికారి పడ్డాడు. తాను అవినీతి నిరోధకశాఖ అధికారినని, చెప్పినంత సొమ్ము పంపిస్తే రైడ్స్ ఉండవని నకిలీ అధికారి ఫేక్ కాల్ చేయగానే.. సదరు అధికారి అదిరిపోయాడు. ఎంత భయపడ్డాడో తెలియదు గానీ.. కాలర్ అడిగినంత సొమ్ము అక్షరాలా రూ.10.20 లక్షలు ఆన్‌లైన్‌లో పంపించాడు. చేతులు కాలాక.. ఆకులు పట్టుకున్నట్లు సదరు అధికారి చాలా ఆలస్యంగా తాను మోసపోయానని గుర్తించాడు. ఏసీబీ, పోలీసులను ఆశ్రయించి లబోదిబోమన్నాడు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- ప్రభుత్వ అధికారులే టార్గెట్
- అవినీతి నిరోధక శాఖ అధికారులమంటూ ఫేక్ కాల్స్
- గతంలో సంగెం డీటీ సొమ్ము గుల్ల
- తాజాగా ఫేక్ కాలర్స్ వలలో ఎంపీఓ
- కాలర్ మాటలు నమ్మి రూ.10.20 లక్షలు బదిలీ
- మోసపోయానని తెలుసుకుని ఏసీబీ, పోలీసుల ఆశ్రయం

02




## ఆర్టీఏ చెక్ పోస్టులు రద్దు

తెలంగాణ రవాణాశాఖ కీలక నిర్ణయం

నేటి సాయంత్రం నుంచే అమలు

చెక్‌పోస్టుల్లో అవినీతి ఆరోపణలే కారణం

02

## అంగట్లో మత్తు మాత్రలు

- వైద్యుల రశీదు లేకుండానే విక్రయాలు
- మానుకోట జిల్లాలో జోరుగా దందా
- తాజాగా తొర్రూర్‌లో మెడికల్ షాపు యజమాని అరెస్ట్
- మొక్కుబడిగా ఔషధ నియంత్రణ మండలి తనిఖీలు
- అనధికార విక్రయాలను కట్టడి చేయాలని ప్రజల డిమాండ్

05



# పత్రికా కార్యాలయంపై దాడి అమానుషం

- దాడికి యత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి
- టీయూడబ్ల్యూజే డిమాండ్



అక్షర దర్బార్, గూడూరు : నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షుడు గుర్రపు యకాంబ్రం తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియాపై బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. పత్రికల్లో తమకు వ్యతిరేక వార్తలు వస్తే ఖండనలు ఇవ్వాలి తప్ప, దాడులకు పాల్పడటం సరికాదని ఆయన స్పష్టం చేశారు. భావప్రకటనా స్వేచ్ఛపై దాడి సరికాదని, దాడికి పాల్పడిన వారిని, ఉసిగొల్పిన వారిని తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని యకాంబ్రం డిమాండ్ చేశారు.

# 26న రైతు సదస్సు

- మెగా హెల్త్ క్యాంపు కూడా..
- ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు

అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న రైతు సదస్సు నిర్వహించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు హనుమకొండ హంటర్ రోడ్డులోని పుస్కూరి మోహన్ రావు ప్రాంగణంలోని వెలమ భవన్ లో రైతు సదస్సు ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, నీటి సంరక్షణ పద్ధతులు, వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నాబార్డ్ ద్వారా పెట్టుబడులు, ఆల్టర్నేట్ ఫార్మింగ్, పాడి పరిశ్రమ, గవర్నమెంట్ స్కీమ్స్ తదితర అంశాలపై ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని సదస్సులో రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి వ్యవసాయం చేస్తున్న వెలమ రైతులు, రైతు కుటుంబాలు రైతు సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ రైతు సదస్సులో భాగంగా మెగా హెల్త్ క్యాంపు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్ కు చెందిన అన్ని విభాగాల వైద్యుల బృందంతో జరిగే మెగా హెల్త్ క్యాంపులో వెలమ రైతులు పాల్గొని రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వెంకటేశ్వర్ రావు కోరారు.



# పారాహుషార్!




- వరంగల్ జిల్లాలో ఫేక్ కాల్స్ కలకలం
- ప్రభుత్వ అధికారులే టార్గెట్
- అవినీతి నిరోధక శాఖ అధికారులమంటూ ఫేక్ కాల్స్
- గతంలో సంగెం డీటీ సొమ్ము గుల్ల
- తాజాగా ఫేక్ కాలర్స్ వలలో ఎంవీఐ
- కాలర్ మాటలు నమ్మి రూ.10.20 లక్షలు బదిలీ
- మోసపోయానని తెలుసుకుని ఏసీబీ, పోలీసుల ఆశ్రయం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులమంటూ కొందరు మోసగాళ్లు వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేసేందుకు పాల్పడుతున్న ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల వరంగల్ జిల్లా సంగెం మండల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ తాను ఏసీబీ అధికారినని కాల్ చేసి బెదిరించిన ఓ వ్యక్తికి రూ.80 వేలకు పైగా అమౌంట్ ఫోన్ పే ద్వారా పంపి, వాస్తవం తెలుసుకున్న తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చాలా ఆలస్యం తర్వాత తాను మోసపోయానని డీటీ గుర్తించాడు. ఈ ఘటన మరువక ముందే వరంగల్ రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐలు) నకిలీ ఏసీబీ అధికారుల వలలో చిక్కుకున్నారు. వీరిలో ఒకరు నకిలీ అధికారులకు ఏకంగా రూ.10 లక్షలు పంపించాడు. చివరకు తాను మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.

## - ఏసీబీ సూచనలు.. హెచ్చరికలు

నకిలీ కాల్స్‌పై స్పందించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్ జనరల్.. ప్రభుత్వ ఉద్యోగులు నకిలీ కాల్స్ ను నమ్మవద్దని, డబ్బులు చెల్లించవద్దని ఆయన హెచ్చరిస్తున్నది. మోసగాళ్లు వివిధ మొబైల్ నంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ, ఏసీబీ అధికారులమంటూ బెదిరిస్తున్నారని, ఒకవేళ ఎవరికైనా నకిలీ కాల్స్ వచ్చినా లేదా ఎవరైనా డబ్బు డిమాండ్ చేసినా వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని సూచించింది. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చని సూచించింది. ఫిర్యాదుదారుల పేరు, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇచ్చింది. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ (94404 46106) ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేసింది.

## - భయంతోనే డబ్బులు చెల్లింపు

ఆర్టీఏ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంవీఐలకు నకిలీ ఏసీబీ అధికారులు ఫోన్ చేసి, వారిపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే డబ్బు చెల్లించాలని బెదిరించినట్లు సమాచారం. ఈ క్రమంలో, తప్పు చేశాననే భయంతో వరంగల్ ఎంవీఐలలో ఒకరు సదరు నకిలీ అధికారులకు రూ.10 లక్షల నగదును అప్పగించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వ్యవహారాన్ని డబ్బు పోగొట్టుకున్నా గోప్యంగా ఉంచినప్పటికీ, విషయం వెలుగులోకి వచ్చింది. డబ్బు పంపించిన అధికారి తాను తప్పు చేశానన్న భయంతోనే నకిలీ అధికారికి సొమ్ము బదలాయించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలస్యంగా మోసపోయానని తెలుసుకున్న తర్వాత ఓ ఏసీబీ ఉన్నతాధికారిని ఫోన్‌లో సంప్రదించినట్లు తెలిసింది. అయితే.. ఆ అధికారి ఏసీబీ అధికారులు రైడ్స్ చేసే ముందు.. ఎవరికీ ముందస్తు సమాచారం ఇవ్వరని, పక్కా పథకం ప్రకారం ఎవరికీ చెప్పకుండా దాడులు నిర్వహిస్తారని స్పష్టం చేయడంతో.. సదరు ఎంవీఐ బిత్తరపోయాడని తెలిసింది.

## - మరో అధికారిని లక్ష్యంగా చేసుకుని...

నకిలీ ఏసీబీ అధికారుల అవతారమెత్తిన కొందరు ఘరానా వ్యక్తులు ఇటీవల హనుమకొండ నగరంలోని మరో ప్రభుత్వ అధికారిని కూడా లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. ప్రభుత్వ అధికారి నుంచి కూడా రూ.2 లక్షల వరకు వసూలుకు యత్నించినట్లు సమాచారం. అయితే, విషయంపై అనుమానం వచ్చిన అధికారి ఫిర్యాదు మేరకు ఈ మోసగాళ్లపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ నకిలీ అధికారుల ముఠా రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.




# జాగృతి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం రావాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్బంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఏఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు తదితర విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏఎస్ఈ నాగమణిని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూడ నమ్మకాలు, షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై  అవగహన కల్పించే రీతిలో, గ్రామీణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని, కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంవత్సరాలకు సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టాలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళికను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు చెప్పారు. కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఎస్బీ 2 ఏసీపీ జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో మాట్లాడిన వారిలో హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హోంగార్డ్స్ ఉన్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్టులు రద్దు

- తెలంగాణ రవాణాశాఖ కీలక నిర్ణయం
- నేటి సాయంత్రం నుంచే అమలు
- చెక్ పోస్టుల్లో అవినీతి ఆరోపణలే కారణం

అక్షరదర్బార్, హైదరాబాద్: చెక్ పోస్టుల విషయంలో తెలంగాణ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి రాష్ట్రంలోని అన్ని చెక్ పోస్టులను రద్దు చేస్తున్నట్టు రాష్ట్ర రవాణాశాఖ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. సరుకుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణా శాఖ చెక్‌పోస్టులపై అవినీతి  ఆరోపణలున్నాయి. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్దిరోజుల క్రితం ఆర్టీఏ చెక్ పోస్టులపై ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో అక్రమ వసూళ్ల పర్వం మరోసారి బయటపడింది. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీవో జారీ అయింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలు సంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి..



# గీతాంజలి స్కూల్ విద్యార్థి ప్రతిభ



అక్షర దర్బార్, మహబూబాబాద్ : తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 19న ఖమ్మం జిల్లాలో నిర్వహించిన అండర్–14 రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌లో మహబూబాబాద్ గీతాంజలి హై స్కూల్ విద్యార్థి సిహెచ్. గౌతమ్ కృష్ణ మూడవ స్థానం సాధించి ప్రతిభను చాటాడు. ఈ సందర్భంగా గీతాంజలి హై స్కూల్ డైరెక్టర్ కొనకంచి రామకృష్ణ మాట్లాడుతూ, "గౌతమ్ కృష్ణ సాధించిన ఈ విజయంతో పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తేనే భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుంది" అని తెలిపారు. తరువాత ఆయన ఉపాధ్యాయుల సమక్షంలో గౌతమ్ కృష్ణను సన్మానించి అభినందించారు.



# ఆర్థిక సహాయం..

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఇటీవల గుజ్జుల గిరిబాబు (పటేల్) మరణించగా ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వజ్జీర్ శంకరరావు, ఎడ్ల బాబురావు, గుండెకారి శ్రీనివాస్, తుమ్మల పల్లి గోపాల్ రావు, గుజ్జుల రవీందర్, నాగరాజు, మురాల కిషన్ రావు, లక్ష్మణ్ రావు, మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రామప్పలో కార్తీకమాస ఉత్సవాలు

- శివనామ స్మరణతో మారుమ్రోగనున్న ఆలయం
- ప్రత్యేక పూజలు నిర్వహించనున్న భక్తులు

అక్షరదర్బార్, వెంకటాపూర్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, యునెస్కో మెచ్చిన రామప్ప దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రామప్ప ఆలయంలో నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్తీక మాసంలో శివారాధన చేయడం మంచిదని భక్తులకు సూచించారు. ఈ కార్తీకమాసం వచ్చే నెల 20 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ



కార్తీక మాసంలో నెల రోజులపాటు అభిషేకాలు అర్చనలు చేయదలుచుకునేవారు దేవాలయ ప్రాంగణంలో రూ.1,116లు చెల్లించి రసీదు పొందాలని వివరించారు. నెల రోజులపాటు అర్చన అభిషేకాలు చేయించుకునే భక్తులకు ఆలయ ప్రాంగణంలో స్వామివారి తీర్థ ప్రసాదము, శేష వస్త్రములు అందజేయబడుతుందని సూచించారు.

**- శివరాధన... మనసుకు ప్రశాంతత**

కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం. మాసంలో భక్తులు ప్రతినిత్యం శివారాధన చేయడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆలయ అర్చకులు హరీష్ శర్మ అన్నారు. ఈ కార్తిక మాసంలో కార్తీక సోమవారానికి ఎంతో విశిష్టత ఉన్నదని పేర్కొంటూ  రోజు ఎంతో విశిష్టతతో శివున్ని పూజించాలని భక్తులకు తెలియజేశారు. భక్తులు దేవాలయాన్ని సందర్శించేటప్పుడు నియమ నిబంధనలు పాటించి పూజలు చేయాలని అన్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- దుకాణాల్లో ఎరువుల నిల్వ, ధరల పట్టిక, రికార్డులను పరిశీలించిన వ్యవసాయాధికారులు

అక్షర దర్బార్, శాయంపేట : పరకాల వ్యవసాయ విభాగ పరిధిలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె. జగదీశ్వర్ రెడ్డి శాయంపేట మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువుల నిల్వ, ధరల ప్రదర్శన, బిల్లులు, రికార్డులు వంటి అంశాలను పరిశీలించారు. డీలర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయాలు నిర్వహించాలని, రైతులకు సరైన బిల్లులు ఇవ్వాలని సూచించారు. నాణ్యమైన ఎరువులు మాత్రమే అందించాలని, నిల్వ వివరాలను ప్రతిరోజూ నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే పత్తి విక్రయాలు జరగనున్నాయని తెలిపారు. రైతులు యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుని, తమ మొబైల్ నంబర్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ధృవీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాకేష్, అన్వేష్, సుప్రియ పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌పై రైతుల ఫిర్యాదు

- జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేసిన నారాయణపురం రైతులు

అక్షర దర్బార్, కేసముద్రం : నారాయణపురం గ్రామ రైతులు తమ భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. 2017లో అటవీ భూములుగా గుర్తించడంతో 1100 ఎకరాల భూములపై పట్టాలు నిలిచిపోయాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించి



రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని, జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయాలని కమిషన్‌ను కోరారు.

# 25న పత్తి రైతుల రాష్ట్ర సదస్సు

**జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్**

అక్షర దర్బార్, చిట్యాల  : జనగాం జిల్లాలో ఈనెల 25న జరగనున్న పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో మాట్లాడిన ఆయన, పత్తి దిగుమతులపై ఉన్న 11% సుంకాన్ని కొనసాగించాలని, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పత్తి ధరలు రూ.6,000–



6,800కు పడిపోయి రైతులు నష్టపోతున్నారని, క్వింటాలుకు రూ.10,075 మద్దతు ధరతో పాటు రూ.475 బోనస్ చెల్లించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. పత్తి దిగుబడి తగ్గిపోవడంతో రైతులు అప్పుల బారిన పడుతున్నారని, మార్కెట్ కమిటీలు, వ్యాపారులు, మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# "దిశ" సభ్యుడిగా గుజ్జునూరి బాబురావు

**సన్మానించిన ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**

అక్షరదర్బార్, ఇనుగుర్తి: మహబూబాబాద్ జిల్లా "దిశ" కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి బాబురావును ఇనుగుర్తి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దిశ కమిటీ సభ్యుడిగా ఎంపికైన బాబురావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కృషి చేయాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని యువజన సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పప్పుల వెంకన్న (108), ప్రధాన కార్యదర్శి మాంకాలి రామ్ సలీమ్, కోశాధికారి గోపందాస్ కృష్ణ, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, అంబేద్కర్ సంఘం నాయకులు జాటోత్ హరిచంద్, పింగిలి శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, గండు నాగయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య , గుజ్జునూరి వెంకన్న, బూర రజినీకాంత్, దార్ల భాస్కర్, పప్పుల యాకయ్య, చీదురు రాము, బేతమల్ల మధు, సలీం, బద్రు, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం

**టీడబ్ల్యూజేఎఫ్ పరకాల డివిజన్ అధ్యక్షుడు కోగిల చంద్రమౌళి**



అక్షర దర్బార్, పరకాల: నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడబ్ల్యూజే పరకాల డివిజన్ కమిటీ అధ్యక్షులు కోకిల చంద్రమౌళి ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందన్నారు. పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు రాస్తే ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం కానీ చేయాలి తప్ప బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.



# ప్రశాంతి హెచ్ పీ బంకులో తనిఖీలు

## ‘అక్షర దర్బార్’ కథనానికి స్పందించిన అధికారులు

అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో బుధవారం జిల్లా డీసీఎస్ఓ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ, హెచ్ పీ పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటీవల పెట్రోల్ బంకు లో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనం లో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్ పీ బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ విషయం అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన అధికారులు బంకుల్లో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డీసీఎస్ఓకు అందజేయనున్నట్లు తెలిపారు.



# టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

## బాధితులను పరామర్శించిన మధుసూదన్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం కామారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన బాలాజీ సామిల్ మరియు టింబర్ డిపోలో బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలవడంతో పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి సామిల్ డిపో యజమాన్యాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఛలో ఇందిరా పార్క్’ విజయవంతం చేయాలి

## : బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్



అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో జరుగుతున్న ‘ఛలో ఇందిరా పార్క్’ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, కన్వీనర్లు జోగు బుచ్చన్న, కో–కన్వీనర్లు బర్ల గట్టయ్య, క్యాతరాజు సాంబమూర్తి, అమృత అశోక్, కోఆర్డినేటర్ శేఖర్ నాని, కమిటీ సభ్యులు తాటికంటి రవికుమార్, కొండపర్తి ఇస్తారి, యాదండ్ల గట్టయ్య, యువ నాయకుడు పూర్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000– 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడైన కరీంపాషా తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసి పదివేల ఆర్థిక సాయంను అందించారు. తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కొమ్ముల భాస్కర్, శ్రావణ్, రమేష్ , చందర్ , దేవేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్ లో తనిఖీ



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్ళపల్లి మండలంలోని విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ ఎంజేపీ స్కూల్, కస్తూర్బా స్కూల్ లో జడ్జి చిలుకమారి పంచాక్షరి తనిఖీ చేశారు. వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ ను పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఎల్వీ మంగళపల్లి శ్రీనివాస్, ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



అక్షర దర్బార్, నర్సంపేట : రైతులు దళారుల మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేలా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. పంటల మధ్య డ్రాప్ హాలిడే పాటించాలని అన్నారు. కేంద్రాల ద్వారా పంటలు నేరుగా ప్రభుత్వ రేటుకు విక్రయించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యాసేవలో.. భూక్య శోభన్ బాబు

- తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ
- ప్రశంసించిన ఎంఈవో రూపారాణి



అక్షర దర్బార్, ఇనుగుర్తి: తాను చదువుకున్న ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు భూక్య శోభన్ బాబు చేస్తున్న సామాజిక సేవలను ఇనుగుర్తి ఎంఈవో జె.రూపారాణి కొనియాడారు. వివరాల్లో వెళితే.. ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి, సామాజిక సేవకుడు భూక్య శోభన్ బాబు తన 1999–2000 పదో తరగతి బ్యాచ్ స్నేహితులతో కలిసి తన సొంత ఖర్చులతో దాదాపు రూ.50 వేల విలువైన కంప్యూటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, తాను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఈ పాఠశాలే కారణమన్నారు. ఇప్పుడు అదే పాఠశాలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కంప్యూటర్ ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యను నేర్చుకొని సాంకేతికంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా దాత శోభన్ బాబును గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో వీడీసీ బాధ్యులు గంజి రాజేందర్ రెడ్డి, దార్ల భాస్కర్, సొప్పరి రవి, కొంతం ప్రభాకర్, పూర్వ విద్యార్థులు గుండ్రపెల్లి దేవేందర్, కందాల రంగన్న, మధు, వీరేష్, యకన్న, రాజు, రంగన్న, లక్ష్మణ్, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరం

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం రాజుపల్లి గ్రామంలో స్థానిక పశువైద్యాధికారి ఎం.సునీల్, ప్రజ్వాల్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ తెలిపారు. మూగజీవాల్లో వ్యాధులను ముందుగానే గుర్తించి టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, వీఎల్ఓ, పి. రవి, జేవీఓ ఎన్. సదానందం, వీఏ, గ్రామ రైతులు, ఎం.వెంకట్రావు, గజ్జెల బుచ్చయ్య, కంది రవి, కుసం సాంబయ్య, చింతం బుచ్చయ్య, గజ్జెల తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ కపాస్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

## ఏఈఓ అహ్మద్ రాజా



అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం పోచారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ భవనంలో పత్తి పంట సాగు చేసిన రైతులకు తమ పంటను విక్రయించాలంటే తప్పని సరిగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఏఈఓ అహ్మద్ రాజా కిసాన్ తెలిపారు. వానాకాలానికి సంబంధించి పత్తి సాగు వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంటించి అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. పత్తి సాగు చేసిన ప్రతి రైతు కిసాన్ కపాస్ ఆప్ నుండి స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకునిపోవాలని అన్నారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ డైరెక్టర్ బుడిమె రాజయ్య, రైతులు పోతరాజు కుమారస్వామి, కోరే రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతి హెచ్ పీ బంకులో తనిఖీలు

**'అక్షర దర్బార్' కథనానికి స్పందించిన అధికారులు**

అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో బుధవారం జిల్లా డీసీఎస్ఓ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ, హెచ్ పీ పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటివల పెట్రోల్ బంకు లో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనం లో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్ పీ బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ విషయం అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన అధికారులు బంకుల్లో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డీసీఎస్ఓకు అందజేయనున్నట్లు తెలిపారు.



# టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

**బాధితులను పరామర్శించిన మధుసూదన్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం కామారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన బాలాజీ సామిల్ మరియు టింబర్ డిపోలో బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలవడంతో పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి సామిల్ డిపో యజమాన్యాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఛలో ఇందిరా పార్క్' విజయవంతం చేయాలి

**: బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్**



అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముక్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో జరుగుతున్న 'ఛలో ఇందిరా పార్క్' ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, కన్వీనర్లు జోగు బుచ్చన్న, కో-కన్వీనర్లు బర్ల గట్టయ్య, క్యాతరాజు సాంబమూర్తి, అమృత అశోక్, కోఆర్డినేటర్ శేఖర్ నాని, కమిటీ సభ్యులు తాటికంటి రవికుమార్, కొండపర్తి ఇస్తారీ, యాదండ్ల గట్టయ్య, యువ నాయకుడు పూర్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000– 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడైన కరీంపాషా తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసి పదివేల ఆర్థిక సాయంను అందించారు. తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తామని ఈ సందర్బంగా తెలిపారు. కార్యక్రమంలో కొమ్ముల భాస్కర్, శ్రావణ్, రమేష్ , చందర్ , దేవేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్ లో తనిఖీ



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్ళపల్లి మండలంలోని విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ ఎంజేపీ స్కూల్, కస్తూర్బా స్కూల్ లో జడ్జి చిలుకమారి పంచాక్షరి తనిఖీ చేశారు. వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ ను పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఎల్వీ మంగళపల్లి శ్రీనివాస్, ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



అక్షర దర్బార్, నర్సంపేట : రైతులు దళారుల మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేలా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. పంటల మధ్య డ్రాప్ హాలిడే పాటించాలని అన్నారు. కేంద్రాల ద్వారా పంటలు నేరుగా ప్రభుత్వ రేటుకు విక్రయించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యాసేవలో.. భూక్య శోభన్ బాబు

- తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ
- ప్రశంసించిన ఎంఈవో రూపారాణి



అక్షర దర్బార్, ఇనుగుర్తి: తాను చదువుకున్న ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలకు భూక్య శోభన్ బాబు చేస్తున్న సామాజిక సేవలను ఇనుగుర్తి ఎంఈవో జె.రూపారాణి కొనియాడారు. వివరాల్లో వెళితే.. ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి, సామాజిక సేవకుడు భూక్య శోభన్ బాబు తన 1999–2000 పదో తరగతి బ్యాచ్ స్నేహితులతో కలిసి తన సొంత ఖర్చులతో దాదాపు రూ.50 వేల విలువైన కంప్యూటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, తాను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఈ పాఠశాలే కారణమన్నారు. ఇప్పుడు అదే పాఠశాలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కంప్యూటర్ ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యను నేర్చుకొని సాంకేతికంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా దాత శోభన్ బాబును గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో వీడీసీ బాధ్యులు గంజి రాజేందర్ రెడ్డి, దార్ల భాస్కర్, సొప్పరి రవి, కొంతం ప్రభాకర్, పూర్వ విద్యార్థులు గుండ్రపెల్లి దేవేందర్, కందాల రంగన్న, మధు, వీరేష్, యకన్న, రాజు, రంగన్న, లక్ష్మణ్, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరం

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం రాజుపల్లి గ్రామంలో స్థానిక పశువైద్యాధికారి ఎం.సునీల్, ప్రజ్వాల్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ తెలిపారు. మూగజీవాల్లో వ్యాధులను ముందుగానే గుర్తించి టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, వీఎల్ఓ, పి. రవి, జేవీఓ ఎన్. సదానందం, వీఏ, గ్రామ రైతులు, ఎం.వెంకట్రావు, గజ్జెల బుచ్చయ్య, కంది రవి, కుసం సాంబయ్య, చింతం బుచ్చయ్య, గజ్జెల తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ కపాస్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఏఈఓ అహ్మద్ రాజా**



అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం పోచారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ భవనంలో పత్తి పంట సాగు చేసిన రైతులకు తమ పంటను విక్రయించాలంటే తప్పని సరిగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఏఈఓ అహ్మద్ రాజా కిసాన్ తెలిపారు. వానాకాలానికి సంబంధించి పత్తి సాగు వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంటించి అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. పత్తి సాగు చేసిన ప్రతి రైతు కిసాన్ కపాస్ ఆప్ నుండి స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకునిపోవాలని అన్నారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ డైరెక్టర్ బుడిమె రాజయ్య, రైతులు పోతరాజు కుమారస్వామి, కోరే రవి తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915